



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 17 నవంబర్ 2025 - పేజీలు 8



విజనరీ, నమ్మకంతోనే

## రూ.లక్షల కోట్ల పెట్టుబడులు

- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ విధానాలు ప్రశంసనీయం
- యువత భవితకు, రాష్ట్ర ఆర్థిక భద్రతకు విశాఖ వేదికగా పునాదులు
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

5లో..

జాగ్రత్త గురు...

## సమయం చాలా తక్కువ..!

- విధుల్లో చేరి కుదురుకునే లోపే ...బదిలీలు
- స్టేషన్లో ఏం జరుగుతుందోనని చర్చించుకుంటున్న స్థానికులు

**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :** బాధ్యతలు స్వీకరించి విధుల్లో చేరినవారు కుదురుకునే లోపే ఆకస్మికంగా బదిలీపై వెళ్తున్నారు. యువకులు, సీనియర్లు ఎవరు వచ్చినా ఇదే పరిస్థితి. ఫ్యాక్షన్, తీవ్ర సమస్యాత్మక మైన గ్రామాలు ఏమీ లేవు. 14 పంచాయతీలు ఉన్న ముప్పాళ్ళ చాలా చిన్న మండలం. స్టేషన్ నుంచి ఏ గ్రామానికి వాహనంలో వెళ్లినా ఐదు, పది నిమిషాల్లో చేరుకునే సమయం. రాజకీయంగా చైతన్యవంతమైన ఈ మండలంలో ఎస్సైలు ఎక్కువశాతం ఏడాదికాలం కూడా పూర్తికాకుండానే ఆకస్మికంగా బదిలీ తో వెళ్తున్నారు.

5 లో

### అత్యధికం 2 సంవత్సరాలు, అత్యల్పం 2 నెలలు

ముప్పాళ్ళ పోలీస్ స్టేషన్ కు 2012లో నూతన భవనం నిర్మించారు. అప్పటినుంచి ఇప్పటివరకు 15 మంది ఎస్ఐలు విధులు నిర్వహించారు. వీరిలో పట్టాభిరామయ్య రెండు సంవత్సరాలు, వై అచ్చయ్య 20 నెలలు,కే వెంకట్ రెడ్డి, భుజంగరావులు ఏడాది కాలం పాటు విదులు నిర్వహించారు. నాగేశ్వరరావు అత్యల్పంగా రెండు నెలలు, జి సురేష్, ఎం నజీర్ లు ఆరునెలలు, డి రమేష్ ఏడున్నర నెలలపాటు మండలంలో పనిచేశారు.



## మా రూటే రాంగ్.....!

రద్దీ రోడ్డులో వాహన చోదకుల ఇష్టానుసారం

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** అది నిత్యం రద్దీగా ఉండే కలెక్టరేట్ రోడ్డు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఈ మార్గంలోనే ఉన్నాయి. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఐ జి తదితర ఉన్నత అధికారుల కార్యాలయాలు ఈ రోడ్డులోనే ఉన్నాయి. ఇలాంటి ముఖ్యమైన అధికారులు ఉన్న ఈ మార్గంలో నిత్యం వాహన చోధకులు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. ముఖ్యంగా వక్రమార్గంలో (రాంగ్ రూట్) లో ఎదురుగా వస్తున్నారు. ఫలితంగా సక్రమ మార్గంలో వస్తున్న వాహన చోదకులు... వీరి ఆగడాలకు బెంబేలెత్తిపోతున్నారు. ముఖ్యంగా చుట్టుగుంట నుండి కలెక్టరేట్

వివరాలు 5లో...



అర్జీలను మీకోసం

## వెబ్‌సైట్‌లోను సమర్పించవచ్చు

- కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి ఆర్ ఎస్) లోనే కాకుండా అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల వివరాలను 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీల వివరాలు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, వాటికి సంబంధించిన సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



## కాకాని శివయ్య సన్నిధిలో భక్తుల దీపారాధనలు

**పెదకాకాని మేజర్ న్యూస్:** కార్తీకమాసము 4వ ఆదివారము పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద కార్తీక పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు చేసుకున్నారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమ్మైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ లైనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యే విధముగా క్యూలైనులు నడిపారు. కార్తీకమాస

5 లో



# లగడపాడులో శ్రీ కాకతీయ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో శ్రమదానం







**పెదకూరపాడు మేజర్ న్యూస్:** మండలంలోని లగడపాడు, కన్నెగండ్ల లో శ్రీ కాకతీయ జూనియర్ డిగ్రీ కళాశాలల జాతీయ విద్యార్థి సేవా విభాగం విద్యార్థులు పిచ్చి మొక్కలు, కంప తొలగించి శ్రమదానం చేశారు. ఆదివారం ఈ సందర్భంగా ఎన్నారై మైనేని అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక బాధ్యతను నేర్పించడం అనేది అభినందనీయం అన్నారు. నేడు కొందరు యువకులు అనేక వ్యసనాలకు బానిసలై తల్లిదండ్రులకు, సమాజానికి భారంగా మారడమే కాకుండా అసాంఘిక శక్తులుగా తయారవుతున్నారని అలాంటి పరిస్థితుల్లో యువతకు సమాజం పట్ల బాధ్యతను గుర్తుచేసి వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొందించి మంచి పౌరులుగా తయారు చేస్తున్న శ్రీ కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యాన్ని, అధ్యాపకులను వారు అభినందించారు. వారం రోజుల ఈ కార్యక్రమానికి ఎంతో ప్రోత్సాహం అందించిన కన్నెగండ్ల గ్రామ సర్పంచ్ కోరంపల్లి వెంకట్రామయ్య, కోరంపల్లి నరేంద్ర బాబు, పెద్దింటి వెంకట్రావు మరియు లగడపాడు గ్రామ పెద్దలు వట్టికూటి శివయ్య, మైనేని అప్పారావు, కోటపాటి నాగమల్లేశ్వరరావు గ్రామ సర్పంచ్ నాగేశ్వరరావుకు, ప్రిన్సిపల్ అశోక్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందించారు.

## డయల్ యువర్ కమిషనర్ వినియోగించుకోండి

- పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని అవకాశాన్ని ప్రజల వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు., అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఖరీఫ్ ఇ పంట నమోదుపై సామాజిక తనిఖీ

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** ఖరీఫ్ 2025 ఈ పంట నమోదు చేసుకున్న రైతుల ముసాయిదా జాబితా ను రైతు సేవ కేంద్రాల్లో ఉంచడం జరిగిందని పెద్దకూరపాడు మండల వ్యవసాయ శాఖ అధికారి డి కృష్ణయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ సామాజిక తనిఖీ నిమిత్తం మండలంలోని ఆయా గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాల్లో రైతుల పరిశీలన నిమిత్తం ఉంచడం జరిగిందన్నారు. కావున రైతు సోదరులు పంట పేరు, రకం పేరు, నాటిన తేది, నీటి వసతి, పంట సరళి తదితర వివరాలు సరి చూసుకొని పొరపాట్లు ఉన్నచో సరి చేయించుకోవాల్సిందిగా కోరారు. సంబంధిత గ్రామం రైతు సేవా కేంద్ర లో గ్రీవెన్స్ కొరకు నిర్దేశిత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకోని సరి చేయించుకోవాలన్నారు. సవరణకు గడువు తేది 17వ తేదీ మాత్రమే అన్నారు. ఇక అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే పడిపూజ మహోత్సవం ను జయప్రదం చేయాలి

**దుగ్గిరాల మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో నే డే జరుగు పడిపూజ మహోత్సవం, అభిషేకములు ,భజన కార్యక్రమం ను జయప్రదం చేయాలని అయ్యప్ప స్వామి ఆలయం కమిటీ తెలిపారు . సోమవారం జరిగే పడిపూజ మహోత్సవమునకు అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవానీలు ,భక్తులు విచ్చేసి ఈ పడిపూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు. స్వీకరించి. స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## రౌడీషీటర్లు పద్ధతి మార్చుకోవాలి

- సీఐ సాంబశివరావు

**తెనాలి, మేజర్ న్యూస్ :** రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో నడచుకోవాలని త్రీ టౌన్ సీఐ సాంబశివరావు పేర్కొన్నారు. ఆదివారం త్రీ టౌన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. పద్ధతి మార్చుకోవాలని వివాదాస్పద అంశాలలో తలదూర్చవద్దని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్ఐలు కరీముల్లా, ప్రకాషరావు, సిబ్బంది ఉన్నారు.



## ఘనంగా శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానంలో కార్తిక వన సమారాధన



**పెదకూరపాడు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెద్దకూరపాడు లోని శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా కార్తీక వన సమారాధ న కార్యక్రమాన్ని నిర్వహించారు. వన సమారాధన పురస్కరించుకొని ఉదయాన్నే అమ్మ వారికి ప్రత్యేక అలంకరణ గావించారు. అనంతరం అమ్మ వారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉసిరి మొక్కకు పూజారి నుదురుపాటి హనుమంతరావు శర్మ గారిచే దుప్పటి చిన్న దంపతులు మరియు కమిటీ సభ్యుల చేత ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు బెల్లంకొండ శ్రీధర్ మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో స్థానిక జి ఆర్ సి ఆర్ కె చైతన్య స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ గుత్తా రాము పర్యవేక్షణలో విద్యార్థుల సేవా సహకారాలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పెద్దలు ఆర్తి మల్ల రమేష్, ఏటుకూరి బ్రహ్మయ్య, గల్లా బాబు, బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, వడ్లమూడి అప్పారావు, అంద్ర ప్రసాదు, మద్దినేని సత్యనారాయణ, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## టైలరింగ్,జ్యూట్ బ్యాగ్స్‌పై మహిళలకు ఉచిత శిక్షణ




**అమరావతి మేజర్ న్యూస్:** టైలరింగ్, జ్యూట్ బ్యాగ్స్ లో మహిళలకు మహిళలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ తెలిపారు. అమరావతిలోని జన చైతన్య సమితి నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ జన చైతన్య సమితి,లాంప్ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అమరావతి పరిసర ప్రాంతాలలోని క్రోసూరు, తుళ్లూరు,తాడికొండ, పెదకూరపాడు మండలాలకు చెందిన మహిళలు అమరావతిలోని శ్రీనివాస్ థియేటర్,మ్యూజియం సమీపంలో ఉన్న జన చైతన్య సమితి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో మహిళలకు జూట్, క్లాత్ తో తయారు చేసే వివిధ రకాల బ్యాగులు,ఫైల్స్ తదితర వాటిపై,టైలరింగ్ లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వారు వివరించారు. 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన మహిళలు ఈఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చని వారు వివరించారు. వివరాలకు 8886777767,9848977677 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చని వారు తెలిపారు.

# కాపు కుటుంబాల ఆత్మీయ కలయిక

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి నిర్మల కాన్వెంట్ సమీపంలో బైపాస్ సర్వీస్ రోడ్డు వెంబడి ఆదివారం స్థానిక కాపు రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన మహోత్సవం ఘనంగా జరిగింది. పట్టణ పరిసర ప్రాంతాల్లోని రిటైర్డ్ కాపు ఉద్యోగులు, అధికారుల కు సంబంధించిన కుటుంబాలు హాజరై ఆనంద ఉత్సవాలతో గడిపారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి కాపు ప్రముఖులు, నాయకులు హాజరై కాపుల ఐక్యత పై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్ పాటలు, వివిధ సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. అసోసియేషన్ అధ్యక్షులు తాటి కృష్ణారావు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు, నెంబర్ వన్ న్యూస్ ఛానల్ సీఈవో మంచాల సాయి సుధాకర్ నాయుడు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సుంకర రఘుపతిరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, హైకోర్టు అడ్వకేట్ సుంకర చరణ్, వివిధ రంగాల కాపు ప్రముఖులు, నాయకులు తిరుమల శెట్టి కొండలరావు, పల్నాటి నాగేశ్వరరావు, రంగిశెట్టి బాబి, అన్నెం కుసుమ, బడే కోమలి, అసోసియేషన్ నాయకులు తోట సాంబశివరావు, ఎమ్మెస్ కే శ్రీధర్, గుడిపాటి చిన్న తిరుపతి నాయుడు, గోవర్ధన్, సుబ్బారావు, నాంచారయ్య, రంగారావు తదితరులు పాల్గొన్నారు.









## నేడు 72వ జాతీయ సహకార వారోత్సవాలు

**మాచవరం, మేజర్ న్యూస్:** మాచవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరమతి సంఘం నందు సోమవారం 72వ జాతీయ సహకార వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని సొసైటీ సీఈవో గొల్లపల్లి గోపి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సొసైటీ పర్సన్ పసుపులేటి పూర్ణయ్య హాజరై సహకార పతాకాన్ని ఎగరవేస్తారని, సొసైటీ డైరెక్టర్ల తోపాటు, అధికారులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. మాచవరం వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్రస్వర్ణాంధ్ర ర్యాలీని శనివారం నిర్వహించారు. సొసైటీ లో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర అని నిర్వహించుకొని గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ పసుపులేటి పూర్ణయ్య మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్యానికి దోహదపడిన గ్రంథాలయోద్యమం



**సత్తెనపల్లి ,మేజర్ న్యూస్ :** ఎందరో మహనీయుల పోరాట స్ఫూర్తితోనే గ్రంథాలయాల స్థాపన జరిగిందని తద్వారానే ప్రజా చైతన్యం మెరుగుపడిందని శాఖా గ్రంథాలయాల అధికారులు రమేష్, రజనీయులు పేర్కొన్నారు. ఆదివారం గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ ఉద్యమ ప్రముఖుల చిత్రపటాలను ఆవిష్కరించి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రంథాలయోద్యమ పితామహుడిగా పేరుగాంచిన అయ్యంకి వెంకటరమణయ్య, కొమర్రాజు లక్ష్మణరావు, గాడిచర్ల సర్వోత్తమరావు, కాళోజీ నారాయణరావు, రావిచెట్టు రంగారావు, నాయని వెంకటరంగారావు, మోచర్ల రామచంద్రరావు, పాతూరి నాగభూషణం, నిడమర్తి లక్ష్మీనారాయణ, కోదాటి నారాయణరావు వంటి ప్రముఖులు ఈ ఉద్యమానికి ఎంతో కృషి చేశారన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో స్వాతంత్ర సమరయోధుడు వావిలాల గోపాలకృష్ణయ్య గ్రంథాలయాల స్థాపనకు విశేషంగా కృషి చేశారు. 1925లోనే గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో 'శారదానిలయం' అనే గ్రంథాలయాన్ని నెలకొల్పాడు. దానిని అభివృద్ధి చేసి పోషించారు. గ్రామాలలో యువతని సమీకరించి గ్రంథాలయాలు నెలకొల్పడానికి కృషి చేసారు. గుంటూరు జిల్లా గ్రంథాలయసంఘాభివృద్ధికి పాటుపడ్డాడు. వీరందరిని స్మరించుకోవటం మన బాధ్యతని వారు వివరించారు. కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## భజన బృందాలకు సత్కారం

**మంగళగిరి, మేజర్ న్యూస్:**మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శివ భక్త బృందం ఆధ్వర్యంలో జరిగిన శివనామ అర్థ ఏకాహం భజనలో పాల్గొన్న భజన బృందాలను ఆదివారం శివ భక్త బృందం ఘనంగా సన్మానించింది. ముఖ్య అతిథులుగా దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బోగి కోటేశ్వరావు, ఈవో ఎన్ గోపి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, అనిత దంపతులు హాజరయ్యారు. భజనలో పాల్గొన్న బృందాల ప్రతినిధులను భక్తబృందం ప్రతినిధులు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు జంజన వెంకట సుబ్బారావు, బాపనపల్లి వాసు, పురోహితులు టీ శ్యామ్ సుందర్ శాస్త్రి, శివ భక్త బృందం ప్రతినిధులు వంకం నాగమయ్య, తాడేపల్లి శివప్రసాద్, గోపాలకృష్ణ, కొల్లి గోవిందు, మాదాను శివమ్మ, గోలి యుగంధర్, మారం శివ మల్లేశ్వరరావు, గోవాడ రవి, గుండా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహ బాధితులు గుండె సమస్యల్ని తొలి దశలోనే గుర్తించాలి

**–డాక్టర్ షేక్ మౌలాలి, గుండెజబ్బుల వైద్య నిపుణులు**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మధుమేహ బాధితులలో ఇతరుల కంటే ఎక్కువగా, ముందుగానే గుండె సమస్యలు వస్తాయని, మధుమేహం బారిన పడినవారు తొలిదశ నుంచే గుండె జబ్బుల సమస్యలపై దృష్టి సారించాలని ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ షేక్ మౌలాలి అన్నారు .ఆదివారం ఉదయం స్థానిక బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ మీటింగ్ హాల్లో సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ దయాబెటిక్ క్లబ్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన" గుండెజబ్బుల శాస్త్రీయ అవగాహన సభ– ఉచిత వైద్య సలహా శిబిరం"లో డాక్టర్ మౌలాలి పాల్గొని ప్రసంగించారు .సభకు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్ అధ్యక్షత వహించారు. డాక్టర్ మౌలాలి ప్రసంగాన్ని కొనసాగిస్తూ మధుమేహం బారిన పడినవారు కేవలం రక్తంలో షుగర్ శాతం మాత్రమే నియంత్రణలో ఉంచుకుంటే చాలు అనుకోకూడదన్నారు మధుమేహం మల్టీ సిస్టమిక్ డిసీస్ అని ఇది అన్ని అవయవాలపై ప్రభావం చూపుతుందన్నారు.




సభాధ్యక్షులు డాక్టర్ టీ .సేవ కుమార్ మాట్లాడుతూ ప్రజలు మధుమేహం బారిన పడకుండా తగు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, బారిన పడినవారు శరీరంలో ప్రతి అవయవాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు .సభలో పాల్గొన్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి. ధనుంజయ రెడ్డి,దంత వైద్య నిపుణులు డాక్టర్ చల్లా చైతన్య ,ఎస్ హెచ్ ఓ మేనేజర్ పి .నిర్మల రాణి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మేకల రామారావు, ఎన్ సాంబశివరావు, డి.సాంబిరెడ్డి పాల్గొని ప్రసంగించారు.

## 18న అగ్నిపథ్ పై అవగాహన సదస్సు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అగ్నిపథ్ పై అవగాహన సదస్సును ఈ నెల 18వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో గల ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో కార్యక్రమం ఉంటుందని చెప్పారు. జిల్లా విద్యాశాఖ అధికారులు అర్హత కలిగిన విద్యార్థులకు, ఆసక్తికగల యువతకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో అగ్నిపథ్ నియామకాలకు సంబంధించిన వివరాలను అందించనున్నట్లు 12వ ఎయిర్ మెన్ సెలెక్షన్ కేంద్రం వింగ్ కమాండర్ మరియు కమాండింగ్ ఆఫీసర్ షేక్ యాకుబ్ అలీ తెలిపారని చెప్పారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంబంధిత రంగాల్లో నియామకాలకు సిద్ధం కావాలని సూచించారు.

# దళితుల ఆత్మ గౌరవం జగన్

**– ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అభివృద్ధి సంక్షేమ ఫలాలు కులం, మతం, ప్రాంతం, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలతో పాటు ఊరి చివరికి వెలివేయబడ్డ వారికి సైతం సమానంగా దక్కాలంటే పరిపాలన వికేంద్రీకరణ జరగాలన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ రాష్ట్రంలో సామాజిక న్యాయంతో కూడుకున్న సుపరిపాలన అందించినట్లు శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున వెల్లడించారు. ఈ నేపథ్యంలో దళితుల ఆత్మగౌరవమైన వైయస్ జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి అయితే తప్ప రాష్ట్రంలో సామాజిక న్యాయం కొనసాగదని అణగారిన వర్గాలన్నీ ఇప్పటికే ఒక నిశ్చిత అభిప్రాయానికి వచ్చినట్లు వారు చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం గుంటూరు నగర అధ్యక్షుడుగా నియమితులైన పాటిబండ్ల కిరణ్ (ఆలా కిరణ్) ఆదివారం ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిని, మాజీ మంత్రి మేరుగ నాగార్జునను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కిరణ్‌ను శాలువాతో



సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పాపతోటి అంబేద్కర్, దూపాటి వంశీ, బోడపాటి కిషోర్, పూనూరి నాగేశ్వరరావు, పార్టీ నేతలు ఓర్చు శ్రీనివాసరావు, తుమ్మేటి శ్రీను, దూపాటి సాల్మన్, నందేటి రాజేష్, పిల్లి మేరీ, పోకల వసంత్, రెడ్డి కోటేశ్వరరావు, సింగు నరసింహారావు, అంకాల రాజు, కాటూరి విజయ్, రాజేష్, షేక్ మాబు తదితరులు పాల్గొన్నారు.



## బొక్కిసం శివ మృతికి ఎమ్మెల్యే నివాళి

**నరసరావుపేట, మేజర్ న్యూస్:** నరసరావుపేట పట్టణంలో ఉన్న బరంపేటలో నివాసం ఉంటున్న టీడీపీ నాయకులు బొక్కిసం శివ(45) అకాల మరణం చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదివారం బరంపేట వెళ్లి శివ పార్థీవ దేహాన్ని సందర్శించారు. ఈసందర్భంగా శివ భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కష్టకాలంలో పార్టీతో పాటు తాము కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పలువురు నేతలు ఉన్నారు.

## జమాఅతె అహ్లె హదీస్ ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఈనెల 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జమాఅతె అహ్లె హదీస్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన పొరుగువారి హక్కులు కార్యక్రమం వాల్ పోస్టర్లను ఆదివారం నగరంలోని జెఐహెచ్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జమాఅతె అహ్లె హదీస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ... ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐక్యత, స్నేహపూర్వక సంబంధాలు పెంపొందాలంటే ప్రతి వ్యక్తి తమ ఇరుగుపొరుగు వారితో సత్సం బంధాలు కలిగి ఉండాలన్నారు. పొరుగు వారి హక్కుల విషయంలో ఇస్లాం ధర్మం గట్టిగా తాకీదు చేస్తుందని, ఎవరి వల్ల అయితే తమ పొరుగువారికి ఇబ్బంది కలుగుతుందో వారు విశ్వాసులు కాదన్నారు. దేశ ప్రజల మధ్య సామరస్య పూర్వక వాతావరణం కలుగజేయడమే ఈ ఉద్యమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఐహెచ్ మంగళగిరి శాఖ అధ్యక్షులు అబ్దుల్ అజీమ్, ఉద్యమ కన్వీనర్ అహ్మద్ హుస్సేన్ షరీఫ్, నిజాముద్దీన్, ఎండీ యూసఫ్, కరిముల్లా అల్లా బక్షు, సుభానీ, అబ్దుల్ గనీ, జాకీర్, ముజఫర్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుల అభివృద్ధికి కృషి చేస్తాం



**తెనాలి, మేజర్ న్యూస్ :**పట్టణ రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం స్థానిక బిసి కాలనీలోని సంఘం భవనంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ సినీ మాటల రచయిత డాక్టర్ సాయి మాధవ్ బుర్రా అధ్యక్షత వహించారు. కార్యదర్శి ఆరాధ్యుల ఆదినారాయణ నివేదికను వివరించారు. కోశాధికారి రామలింగేశ్వరరావు సంఘ జామా ఖర్చులు వివరించారు. సంఘ అధ్యక్షులు బుర్రా జయలక్ష్మి మాట్లాడుతూ సంఘ సభ్యుల కుమార్తెల వివాహానికి రూ. 10 వేలు, సంఘ సభ్యులు మరణించిన సమయంలో రూ. 5 వేలు సంఘం తరుపున అందిస్తున్నట్లు చెప్పారు. కార్య నిర్వాహక అధ్యక్షులు గరికపాటి సుబ్బారావు మాట్లాడుతూ సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. బుర్రా సాయి మాధవ్ మాట్లాడుతూ సంఘ బలోపేతానికి కృషి చేయడంతో పాటు భవన మరమత్తులకు కృషి చేస్తామని చెప్పారు. పారదర్శకంగా సంఘ నిర్వహణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. సంఘ గౌరవ అధ్యక్షులు ఆరాధ్యుల కోటేశ్వరరావు మాట్లాడుతూ సంఘ పురోగాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సభ్యులకు గుర్తింపు కార్డులు అందించారు. కార్యక్రమంలో బెజ్జంకి నాగమణి, తులసి, భవాని, నల్లూరి శ్రీనివాసరావు, కొండంపి శ్రీనివాసరావు, సుద్దపల్లి వెంకయ్య శరత్, పలువురు కళాకారులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యత కోసం సమగ్రత కోసం ఆవాజ్ నిరంతరం కృషి

## – గుంటూరులో ఆవాజ్ 3వ జిల్లా మహాసభలు జయప్రదం – మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా మతోన్మాద కార్పొరేట్ రాజకీయాలు నడుస్తున్న తరుణంలో దేశ సమైక్యత కోసం సమగ్రత కోసం ఆవాజ్ నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు.ఆవాజ్ గుంటూరు జిల్లా 3వ మహాసభలు పాత గుంటూరు నగరంలోని ఆవాజ్ కార్యాలయం నందు ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యదర్శి నివేదిక జిల్లా కార్యదర్శి ఎస్ కే భాష ప్రవేశపెట్టడం జరిగింది మహాసభ ఏకగ్రీవంగా నివేదికను ఆమోదించడం నూతన కమిటీ ఎన్నిక 13 మంది సభ్యులతో జరిగింది జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా మహబూబ్ సుభాని, ఎస్కే బాషా తిరిగి ఎన్నికైనారు. ముందుగా ఆవాజ్ సీనియర్ నాయకులు ఎండీ అక్బర్ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ మహాసభకు 120 మంది హాజరైనారు. ఈ మహాసభకు జిల్లా అధ్యక్షులు మహబూబ్ సుభాని అధ్యక్షత వహించారు. ప్రముఖ కవి మురసం వ్యవస్థాపకులు కరీముల్లా ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ చిస్తీ అంబేద్కర్ రిస్ట్ ఆంధ్రపాటి అశోక్ హాజరైనారు. ప్రారంభ ఉపన్యాసంగా ముఖ్య అతిథి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ లౌకికవాదాన్ని పరిపుష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మైనారిటీలు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎస్టీ ఎస్సీ బీసీ కంటే వెనుకబడి ఉన్నారని తెలిపారు. ప్రముఖ కవి కరిముల్లా భావజాలరంగం గురించి మాట్లాడుతూ మైనారిటీలు సాంస్కృతిక రంగంలో ఎంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని మతోన్మాద భావజాలాన్ని వ్యతిరేకంగా కేవలం మైనారిటీలే కాకుండా లౌకికవాదులతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ ఈస్ట్ అశోక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మత స్వేచ్ఛ



ఇచ్చిందని ప్రతి ఒక్కరికి తాము ఇష్టమైన మతాన్ని అనుసరించవచ్చుని ఈరోజు అంబేద్కర్ రాజ్యాంగం యొక్క అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ చిస్తీ మాట్లాడుతూ ఆవాజ్ మిగతా మైనారిటీ సంఘాల వలె ఒక మత ,ధార్మిక సంస్థ కాదని అది లౌకికవాద ప్రాతిపదికగా పనిచేసే సంస్థ అని అన్నారు. ఈ మహాసభలో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు కే నళినీకాంత్,కెవిపిఎస్ నాయకులు నవీన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుందాం

**– ప్రొఫెసర్ కొండవీటి చిన్నయ సూరి**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** బానిస, రాచరిక వ్యవస్థలను అంతమొందించి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం లాంటి నినాదాలతో ముందుకొచ్చిన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి విద్యార్థులు కృషి చేయాలని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ పూర్వ ఆచార్యులు ప్రొఫెసర్ కొండవీటి చిన్నయ సూరి పేర్కొన్నారు. ఈనెల 16వ తేదీ ఆదివారం ఉదయం గుంటూరు ఏసీ కళాశాలలోని అసెంబ్లీ హాలులో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పోటీ పరీక్షల శిక్షణా కార్యక్రమంలో ప్రజాస్వామ్య విలువలపై జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రొఫెసర్ కొండవీటి చిన్నయ సూరి ప్రసంగించారు. 18వ శతాబ్దంలో అమెరికాలో నెలకొని ఉన్న బానిస వ్యవస్థ పై నాటి అమెరికా అధ్యక్షులు అబ్రహాం లింకన్ సైనిక పోరాటం చేసి విజయం సాధించారని తెలిపారు. ప్రజాస్వామ్య మనేది ప్రజల ప్రభుత్వమని, ప్రజల చేత, ప్రజల కోసమని నాటి అబ్రహాం లింకన్ ప్రపంచానికి తెలియజేశారని గుర్తు చేశారు. కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్, ఎస్. మధుబాబు ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి తార్కిక చింతనను పెంచుకొని ,జ్ఞాపక శక్తిని మెరుగు పరచుకుని, అధ్యయనం చేస్తే సత్ఫలితాలు కలుగుతాయన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ప్రతి అంశాన్ని అధ్యయనం చేసే క్రమంలో అవగాహన పెంచుకోవాలని, సమయాన్ని వృధా చేసుకోకుండా చదువుపై శ్రద్ధ పెడితేనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి కె. సతీష్, కె. పావని, కె. అరుణాచలం మరియు రిసోర్స్ పర్సన్స్ జి. ప్రకాష్, బేతపూడి మంగారావు, షేక్ రెహమాన్, ఆదినారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉంది

**- శాసనసభ్యులు యరపతినేని**




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి నిరూపించింది తెలుగుదేశం ప్రభుత్వం. గురజాల నియోజకవర్గంలోని మసీదుల్లో నమాజు చదివించే ఇమామ్ మౌజన్ల కు ఎప్పటినుండో ఆగిపోయిన తమ గౌరవ వేతనాలు మైనార్టీల ఆత్మీయ బంధువు యరపతినేని శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అవి రావడానికి కృషి చేసినందుకు కృతజ్ఞతగా గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముస్లిం సాంప్రదాయమైన చౌకం టోపీతో సత్కరించి , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,పవన్ కళ్యాణ్ దూరదృష్టి, సమానత్వ నిబద్ధత వల్లే ముస్లిముల అభివృద్ధి జరుగుతుందని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేక దువా చేసి ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ “ 2014 -19 తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ముస్లిం సోదరులకు స్వర్ణ యుగంలా ఉండేదని, చంద్రబాబు నేత్రత్వంలో ముస్లిం మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటం జరిగింది. రంజాన్ తోఫా, దుల్హన్, మైనారిటీ రుణాలు, విదేశీ విద్య, కుట్టు శిక్షణ- మిషన్లు, చంద్రన్న బీమా, ఇమామ్ మోజన్లకు జీతాలు, ఖబరస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణాలు, రంజాన్ నెలలో మసీదులు సుందరీకరించుకోవడానికి రూ. 10వేల చొప్పున అందించడం తదితర సంక్షేమ కార్యక్రమాలు, మన నియోజకవర్గంలో అయితే షాది ఖానాల నిర్మాణాలకు, మదర్సా నిర్మాణాలకు, ఈద్గా నిర్మాణాలకు, ఖబరస్థాన్ ప్రహరీ గోడలకు నిధులు అందించడమేకాకా భారతదేశంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా హజ్ కి వెళ్లే ముస్లిం సోదరులకు తన స్వంత డబ్బులు తలా లక్ష రూపాయలు చొప్పున ఇచ్చి 43 మందిని పంపించడం జరిగింది. ఇన్ని రకాల పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది. 2019 లో ఒకే ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి మైనార్టీ సంక్షేమ పథకాలన్నీ తుంగలో తొక్కి మైనార్టీలకు తీరని అన్యాయం చేశాడు. రాష్ట్రంలో మన నియోజకవర్గంలో మైనార్టీలమీద దాడులు కూడా చేసి రాక్షసానందం పొందారు. ఇప్పుడు మరలా 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో, నియోజకవర్గంలో ఎక్కడా దాడులు జరగకుండా రాష్ట్ర అభివృద్ధితోపాటు ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని అందిస్తూ, ముస్లింల పక్షపాతి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో వైసీపీ హయాంలో ఘోరంగా నాశనమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పునర్ నిర్మించడానికి, పేద వర్గాలను సంక్షేమ పరంగా అభివృద్ధి చేయడానికి పూనుకొని, జగన్ ప్రభుత్వంలో ఆగిపోయిన మౌజన్ ఇమాం జీతాల కోసం తొలి విడతగా రూ.45 కోట్ల రూపాయలు విడుదల చేసి ఇప్పుడు మరల రూ.90 కోట్ల రూపాయలు రిలీజ్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిది. మన గురజాల నియోజకవర్గంలోని 64 మసీదుల కు గాను 1,80,000 రూపాయలు చొప్పున ఒక కోటి 15 లక్షల 20వేల రూపాయలు వారి వారి అకౌంట్లో జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నన్ను, ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలపడానికి విచ్చేసిన ఇమామ్ మౌజన్ లకు,మత పెద్దలకు, ముస్లిం సోదరులందరికీ ధన్యవాదాలు. రాబోయే రోజుల్లో ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటానని, పేద ముస్లిం సోదరులకు ఇళ్ల స్థలాలతో పాటు ఇమామ్ మౌజన్ లకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్ళు కట్టించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడతానని మీరూ.. పనిచేసే ప్రభుత్వాన్ని, పనిచేసే నాయకుడిని గుర్తించి ముస్లిం సమాజంలోకి తీసుకెళ్ళి అండగా ఉండాల్సిన అవసరం, బాధ్యత మీపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఇమామ్ మౌజన్ లు, ఆఫీసాబ్ లు, మౌలానాలు, కూటమి మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మవారి ఆలయ పరిసరాల్లో వనభోజనాల సందడి

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామం లో గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ పరిసరాల్లో ఆదివారం వనభోజనాలతో సందడి సందడిగా మారింది. ఆలయ పరిసరాల్లోని తోటలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిమానులు ఆత్మీయులు, కుటుంబ సభ్యులతో కలిసి వనభోజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# శ్రీ మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** .దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారిని భక్తులు, ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్తీక మాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించగా వచ్చిన భక్తులు ప్రజలు దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు.



# లక్ష దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలోని శ్రీకృష్ణ మందిరంలో లక్ష దీపోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు స్వాములు మహిళలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# అన్నార్తులకు ఆహార పంపిణీ




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రైల్వే స్టేషన్, తాలూకా సెంటర్ లోని అన్నార్తులకు అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఆహార పొట్లాలను అందించారు. షేక్ ఇంతియాజ్, షేక్ రసీదా జుహా నూతన వధూవరుల వివాహం సందర్భంగా భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంఘ నాయకులు పిక్కిలి శివరామ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి మనిషి పుట్టక తోనే సేవా గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. పేదరికం లేని సమాజం కోసం అందరం కలి కట్టుగా పనిచేసి పేదరికాన్ని రూపుమాపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి టైలర్ క్యాలిబర్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాకతీయ సేవాసమితి కమ్మ వనసమారాధన




**తెనాలి, మేజర్ న్యూస్ :** కార్తీకమాసం సందర్భంగా తెనాలి జె ఎం జె కాలేజీ ఆడిటోరియంలో కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో కమ్మవారి కార్తీక సమారాధన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి మహిళా కమిషన్ మాజీ చైర్మన్ నన్నపనేని రాజకుమారి, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, పూర్వ టొబాకో బోర్డు చైర్మన్ ఎడ్లపాటి రఘునాథ్ బాబు, డాక్టర్ నాదెండ్ల మనోహరం, వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు, కాకతీయ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరావు, రాష్ట్ర బీసీ సంఘ అధ్యక్షులు కేసన శంకర్రావు పాల్గొని కమ్మవారి ఔన్నత్యాన్ని వారి సేవా గుణాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని కాకతీయ సేవాసమితి అధ్యక్షులు ఈదర వెంకట పూర్ణ చంద్, కార్యదర్శి ముక్కామల మధుబాబు, రావి కృష్ణ మోహన్,కోగంటి రోహిత్, ఈదర శ్యామ్ కొత్త సుబ్రమణ్యం, ఆమిరినేని రాజా, అడుసమల్లి వెంకటేశ్వరరావు, గుండపునేని కృష్ణయ్య, ఆవుల దశరథ రామయ్య, అంచ రామచంద్, సుంకర హరికృష్ణ పర్యవేక్షణలో వేలమందికి కార్తీక వన సమారాధన భోజనాల కార్యక్రమం అత్యంత వైభవముగా జరిగింది. కార్యక్రమానికి హార్థికముగా ఆర్థికముగా సహకరించిన వారికి, శ్రమ చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కమిటీ వారు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీటెక్ చదువుతున్న విద్యార్థులకు రూ. 10 వేలు చొప్పున స్కాలర్షిప్ అందించారు.



సాంస్కృతి కార్యక్రమాలలో భరతనాట్యం చేసిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి బహుమతులు అందించారు.

## జాగ్రత్త గురు... సమయం చాలా తక్కువ..!

మొదటి పేజీ తరువాయి

**సమస్యాత్మక గ్రామాలు తక్కువే...**




గతంలో మండలంలో రెండు,మూడు ప్యాక్షన్ గ్రామాలు ఉండేవి. ప్రస్తుతం మాదల మేజర్ గ్రామం ఒకటే కాస్త సమస్యాత్మకంగా ఉంది. విధి నిర్వహణపరంగా రాజకీయంగా ఒత్తిడి ఉన్నా, శాంతి భద్రతల విషయంలో కాస్త సునాయాసమే. మొత్తం మీద ప్రశాంతమైన మండలములో ఎస్సైలు ఎక్కువమంది కుదురుకునే లోపే బదిలీపై వెళ్తుండటంతో అసలు స్టేషన్లో ఏమి జరుగుతుంది , ఎందుకు వీళ్లంతా సడన్ గా బదిలీపై వెళ్తున్నారోనని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఎంతకాలం విధులు నిర్వహించామన్నది కాకుండా తక్కువ సమయం పని చేసినా ప్రజల్లో మంచి పేరు సంపాదించుకోవాలి పలుగురు కోరుతున్నారు. "సమయం తక్కువ గురూ జాగ్రత్త "..అంటూ సూచనలు ఇస్తున్నారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా నుండి బదిలీ పై వచ్చిన పి అనిల్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



## ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ

**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్:** మంగళగిరి లోని %జఖ% కన్వెన్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన సమావేశానికి భారత దేశ అత్యున్నత న్యాయస్థానం (సుప్రీం కోర్టు) ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గౌరవ ప్రధాన న్యాయమూర్తి ని మర్యాదపూర్వకంగా కలిసి, పోలీస్ గౌరవ వందనం సమర్పించి, పుష్పగుచ్ఛం అందించి, ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## ఆరోగ్యంపై అవగాహన
# పెంచడమే లక్ష్యం
### -ఏపీ బెటాలియన్స్ ఐజీ రాజకుమారి

**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఫిట్ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరిరక్షణ అవగాహన పెంచడమే తమ లక్ష్యమని ఏపీ బెటాలియన్స్ ఐజీ రాజకుమారి అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే ఫిట్ ఇండియా కార్యక్రమానికి మద్దతుగా మంగళగిరి లోని ఏపీఎస్పీ ఆరవ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆదివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఏపీ బెటాలియన్స్ ఐజీ రాజకుమారి సైకిల్ తొక్కి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ నగరంలోని ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ వద్ద నుంచి చినకాకాని ఎన్నారై జంక్షన్ వరకు, అక్కడి నుంచి తిరిగి బెటాలియన్ వద్ద వరకూ సాగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బెటాలియన్స్ ఐజీ రాజకుమారి మాట్లాడుతూ... ప్రస్తుత వేగవంతమైన జీవన విధానంలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరమన్నారు. ఫిట్ ఇండియా కార్యక్రమం ప్రధాన లక్ష్యం కూడా అదేనని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రతి నెలా నిర్వహిస్తామన్నారు. భవిష్యత్తులో మరిన్ని వైవిధ్యభరితమైన ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను రూపొందించి అమలులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ కె.నగేష్ తో పాటు పలువురు బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## మా రూటే రాంగ్.....!

మొదటి పేజీ తరువాయి

రోడ్లోకి ప్రవేశించే మెడికల్ క్లబ్ ప్రాంతంలో ఈ దుస్థితి దాపురించింది. వాస్తవంగా కలెక్టరేట్ నుంచి చుట్టుకుంటవైపు వెళ్లే వాహనదారులు టొబాకో బోర్డ్ పక్కగా మార్కెట్ వైపు వెళ్లాల్సి ఉంది. ఒకవేళ చుట్టుగుంట వెళ్లాలంటే అలా ముందుకు వెళ్లి... శ్రీనివాస రావు పేట 60 అడుగుల రోడ్డు దగ్గర డివైడర్ నుంచి మలుపు తిప్పుకొని చుట్టుకుంట వైపు వెళ్లాలి. దీనికోసం అదనంగా సుమారు 300 మీటర్లు ప్రయాణించాల్సి ఉంది. ఈ కొంచెం దానికే... వాహనదారులు ఎంతో పెట్రోల్ ఆదా చేసినట్లు గా వక్రమార్గంలో చుట్టుకుంట వైపుకు వెళ్తున్నారు. బైక్ లతోపాటు ఆటోవలాలు కూడా ఇలా వక్రమార్గంలో వెళ్లటం విశేషం. అలా శ్రీనివాసరావు పేట 60 అడుగుల రోడ్డు వరకు వెళ్లి తిరిగి రావడం కోసం మహా అయితే... రూ. 3 లు పెట్రోలు కు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. ఈ పెద్ద మొత్తం ఆదా చేయటం కోసం ఇలా ప్రమాదకరంగా రాంగ్ రూట్లో రావటం బాధాకరంగా ఉందని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే పెద్ద మొత్తంలో ఆసుపత్రి బిల్లులు చెల్లించుకోవాల్సి వస్తుంది అనేది నగ్నసత్యం. సమస్య పరిష్కారం కోసం రోజులో ఏదో ఒక సమయంలో ట్రాఫిక్ పోలీసులు మెడికల్ క్లబ్ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తే ఆశించిన ఫలితం ఉంటుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ట్రాఫిక్ డిఎస్పి బెల్లం శ్రీనివాసరావును "ఎన్ డి పి సూర్య" ప్రతినిధి వివరణ కోరగా... ఆ ప్రాంతంలో నిత్యం వాహనాలు తనిఖీ చేపడతామని తెలిపారు. నగరంలో పలుచోట్ల వాహన చోదకులు రాంగ్ రోడ్డులో వస్తున్నట్లు గుర్తిస్తున్నామని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే తమతోపాటు ఎదుటి వ్యక్తులు కూడా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరే అవకాశం ఉందని డిఎస్పి వివరించారు.

## విజనరీ, నమ్మకంతోనే రూ.లక్షల కోట్ల పెట్టుబడులు

మొదటి పేజీ తరువాయి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సీఎం చంద్రబాబు నాయుడులాంటి విజనరీ, నమ్మకం, లోకేశ్ వంటి దూరదృష్టి కలిస్తే విశాఖ వేదికగా చరిత్ర ఆవిష్కృతమైందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో ఎమ్మెల్యే నసీర్ పేర్కొన్నారు. రూ.13.25 లక్షల కోట్ల పెట్టుడులతో 619 ఒప్పందాలతో దేశం దృష్టి మొత్తం ఏపీవైపు చూసేలా చేశామన్నారు. ప్రతి రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుంటే ఆంధ్రప్రదేశ్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ ద్వారా ఇన్వెస్టర్లను ఆకర్షించిందని చెప్పారు. సదస్సుకు ఒక రోజు ముందే రూ.3,65,304 కోట్ల పెట్టుబడులతో 1.26,471 ఉద్యోగావకాశాలు సృష్టించేలా 35 సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చోవడం చూస్తుంటే సీఎం చంద్రబాబు నాయుడుపై పారిశ్రామికవేత్తలు ఎంత విశ్వాసం ఉంచారో అర్థమవుతుందన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలో ఉన్న గుంటూరు తూర్పు నియోజకవర్గ యువతకు ఇదొక గొప్ప వరమని పేర్కొన్నారు. పారిశ్రామికంగానూ, ఉద్యోగపరంగానూ తమ జీవితాలను ఉన్నతంగా మలుచుకునేందుకు ఇదొక వరమని అన్నారు. జగన్ విధ్వంసకర విధానాలకు భయపడి రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్ వంటి కంపెనీలు సైతం సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ స్పీడ్ ఆఫ్ బిజినెస్ కు ఆకర్షితులై తిరిగి ఏపీకి రావడం చూస్తుంటే కూటమి ప్రభుత్వం విజనరీ అర్థమవుతుందని స్పష్టం చేశారు.

# కాకాని శివయ్య సన్నిధిలో భక్తుల దీపారాధనలు

మొదటి పేజీ తరువాయి

3వ ఆదివారము భక్తుల రాకతో ఆలయములో కార్తీకమాస సందండి నెలకొంది. ఆలయ శానిటేషన్ విషయమ్మై ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించారు. శ్రీ స్వామి వారి అన్నప్రసాదము భక్తులు స్వీకరించారు. క్యూలైనులలో భక్తులకు ఉచితముగా పాలు, మజ్జిగ, త్రాగునీరు దేవస్థానము వారు అందించినారు. అన్నప్రసాదమునకు భక్తులు విరివిగా విరాళములు సమర్పించినారు. ఆలయ ప్రాంగణములో భక్తులు పొంగళ్ళను శ్రీ స్వామి వారికి నివేదించుకొన్నారు. ప్రభలతో ఆలయ ప్రాంగణములో మేళతాళములతో ప్రదక్షణలు చేసి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. పోలీసు, ఫైర్, వైద్య, పంచాయితీ తదితర శాఖలు సేవలు అందించారు. పోలీసుశాఖ వారు శాంతి భద్రతలను పర్యవేక్షించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఆదివారము వివిధ సేవా రుసుములు, అన్నదాన విరాళములు, ప్రసాదములు, స్వామి వారి వస్త్రములు విక్రయము ద్వారా రూ.8,50,000/-లు ఆదాయము వచ్చినదని ఆలయ



ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఆదివారము శ్రీ స్వామి వారిని దర్శించుకున్న వారిలో జి.సవంత్రి, స్పెషల్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి, ఐ.స్వాతి చిలకలూరిపేట కోర్టు న్యాయమూర్తి వివిధశాఖల అధికారులు తదితరులు దర్శించుకున్నవారిలో ఉన్నారు.

# ఘనంగా కాపు సంఘం సిల్వర్ జూబ్లీ కార్తీక వన సమారాధన

## ప్రత్యేకతగా అతిథిగా పాల్గొన్న మంత్రి మనోహర్ సతీమణి మనోహరం, కమ్మెల రజిని, పలువురు కాపు సంఘం నాయకులు



**తెనాలి, మేజర్ న్యూస్ :** కార్తీక మాసాన్ని పురస్కరించుకొని స్థానిక చెంచుపేట లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం కాపు సంఘం సిల్వర్ జూబ్లీ కార్తీక వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఆహార పౌరసరఫరల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ సతీమణి మనోహరం ప్రత్యేక అతిథిగా, మాజీ శాసనసభ్యులు కిలారి రోశయ్య, కాపు జాగృతి సేన జిల్లా అధ్యక్షులు కమ్మెల రజిని, జనసేన గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, విజయవాడలోని కనకదుర్గ అమ్మ వారి దేవస్థానం కమిటీ డైరెక్టర్ తోటకూర వెంకట రమణారావు, ఉగ్గిరాల సీతారామయ్య, తులసి సీడ్స్ అధినేత తులసి రామచంద్ర ప్రభు పలువురు ప్రముఖులు అతిథులుగా హాజరయ్యారు. తెనాలి నియోజవర్గం తో పాటు పలు ప్రాంతాల నుండి కాపు సంఘీయులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో మార్కెట్ యార్డ్ ప్రాంగణమంతా కిక్కిరిసి పోయింది. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నాదేండ్ల మనోహరం మాట్లాడుతూ 21 సంవత్సరాలుగా తెనాలిలో జరుగుతున్న వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని సంఘీయులంతా ఐక్యంగా ఒక ప్రాంతంలో చేరి ఇటువంటి కార్యక్రమాలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. కార్తీక వన సమారాధనలో పాల్గొనే అవకాశం కల్పించిన నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జనసేన గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర మాట్లాడుతూ కాపు సంఘీయులు రాజకీయంగా సామాజికంగా మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా సంఘీయులు ఐక్యంగా ఉండాలని ఆయన కోరారు. ప్రస్తుత పరిస్థితులలో ఎవరి సమూహాన్ని వారు కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని తద్వారా రాజకీయంగా ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నారని, ఈ విషయంపై అభద్రతాభావం అవసరం లేదన్నారు. కుల సంఘ నాయకులు సంఘ మనోభావాలు దెబ్బ తినకుండా సంఘాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట దుర్గాప్రసాద్, డాక్టర్ చందు సాంబశివుడు, కమ్మెల శ్రీనివాసరావు, బండి చైతన్య, నన్నపనేని రాంబాబు, అక్కేశ్వరరావు, కమ్మెల మోహనకృష్ణ, కార్తీక వన సమారాధన కమిటీ సభ్యులు, పలువురూ కాపు సంఘం నాయకులు, జనసేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు 72వ జాతీయ సహకార వారోత్సవాలు




**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరమతి సంఘం నందు సోమవారం 72వ జాతీయ సహకార వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని సొసైటీ సీఈవో గొల్లపల్లి గోపి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సొసైటీ పర్సన్ పసుపులేటి పూర్ణయ్య హాజరై సహకార పతాకాన్ని ఎగరవేస్తారని, సొసైటీ డైరెక్టర్ల తోపాటు, అధికారులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. మాచవరం వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్రుస్వర్ణాంధ్ర ర్యాలీని శనివారం నిర్వహించారు. సొసైటీ లో స్వచ్ఛ ఆంధ్రు- స్వర్ణాంధ్ర అని నిర్వహించుకొని గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ పసుపులేటి పూర్ణయ్య మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లక్షా గాజుల అలంకరణ లో శ్రీ తిరుపతమ్మ అమ్మవారు

### - కన్నుల పండుగ గా పూజ కార్యక్రమం



గాజుల అలంకరణ లో శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారు

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** పవిత్ర కార్తీక మాసం నాలుగో ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రం పెనుగంచిప్రోలు లో వేంచేసియున్న శ్రీ తిరుపతమ్మ సమేత గోపయ్య గార్లు భక్తులకు గాజుల అలంకరణ లో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి తరలి వచ్చి అమ్మ వారికి పూజలు నిర్వహించినట్లు అమ్మ వారి మాలధారణ కమిటీ జాతీయ, రాష్ట్ర అధ్యక్షులు తోక కృష్ణ స్వామి, సైదులు స్వామి తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి పూజ కార్యక్రమాల్లో పాల్గొని ఆశీస్సులు పొందినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని లక్షా గాజులతో అలంకరణ చేసినట్లు వారు తెలిపారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన మహిళ భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించి పాదల వద్ద గల గాజులను స్వీకరించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మండలి దీక్ష స్వామి మర్రిబోయిన సూరిబాబు, మర్రిబోయిన గురు ప్రసాద్ లు పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మ వారికి లక్షా గాజుల పూజలు సందర్భంగా ఆలయ ఇవో శ్రీనివాసరావు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కృష్ణ స్వామి, అన్నం సైదులు స్వాములు తెలిపారు. భక్తులకు వరాలిచ్చే అమ్మవారిగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ కార్యక్రమం డిసెంబర్ నెలలో ప్రారంభం అవుతుందని వారు తెలిపారు.

## 18న పిడుగురాళ్లలో 19వ బిల్వార్చన



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** కార్తీక్ మాసంలోని మహాశివరాత్రి పర్వదినాన్ని సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలోని శ్రీ బాల లింగేశ్వర స్వామి దేవస్థానం నందు మంగళవారం 19వ బి ల్వార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ బాల లింగేశ్వర స్వామి వారి దేవస్థానం కమిటీ అధ్యక్షులు చందోలు రామకృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18న 5 కోట్ల వత్తులు విశేషంగా వెలిగించుట, స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, లక్ష బిల్వర్చన, రుద్ర హెూమము, అమ్మవారికి సుహాసిని ముత్తైదువులచే లక్ష కుంక మార్చిన, చండీ హెూమం జరుగుతాయని ఆయన అన్నారు. శ్రీ విఘ్నుసుని స్వామికి, శ్రీ బాల లింగేశ్వర స్వామికి, శ్రీ పార్వతి దేవి అమ్మవారికి వివిధ రకముల పుష్పములతో విశేషాలంకరణ, అన్నదానం జరుగుతాయన్నారు. భక్తులందరూ ఈ మహత్తర మైన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

### - సీఐ సాంబశివరావు




**తెనాలి, మేజర్ న్యూస్ :** యువత జ్ఞానాన్ని పొందడం లో గ్రంథాలయా ల పాత్ర మరువలేనిదని త్రీ టౌన్ సీఐ సాంబశివరావు పేర్కొన్నారు. ఆదివారం కొత్తపేట మహిళా బాలల గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత గ్రంథాల ఉద్యమ పితామహులు అయ్యంకి వెంకటరమణ, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, ఎస్ఎన్ రంగనాథన్, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సిఐ సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అక్షరజ్ఞానం కలిగి ఉండి విజ్ఞానవంతులుగా తయారవ్వాలని ఉద్యమాలు నిర్వహించి మనందరికీ గ్రంథాలయాలు అందుబాటులోకి తీసుకువచ్చిన మహనీయుల జీవిత చరిత్రలు ప్రతి ఒక్కరు తప్పక చదవాలన్నారు. తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పేరు పొందిన వేటపాలెం గ్రంథాలయంలో చిన్నప్పుడు కథలు పుస్తకాలు, మహనీయుల జీవిత చరిత్రలతో పాటుగా పోటీ పరీక్షల కొరకు నాలెడ్జి బుక్స్ చదవడం వల్లే సొసైటీలో ఉన్నతమైన పోలీసు ఉద్యోగంలో ఉన్నందుకు గర్వపడుతున్నాను అన్నారు. విద్యార్థులు గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా విలువైన సమయాన్ని సెల్ ఫోన్ చూస్తూ గడపకుండా మంచి మంచి పుస్తకాలు చదివి భారతదేశం గర్వించే పౌరులుగా తయారవ్వాలి అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు 35 మందికి సభ్యత్వ రసీదులు సాయి మంగ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో అందించారు. మంచి చెడుల మధ్య వ్యత్యాసాన్ని మిత్రుడు వంటి పుస్తకాలు నేర్పుతాయని గ్రంథాల డెవలప్మెంట్ సెక్రటరీ స్వరలయ వ్యవస్థాపకులు సాయి లక్కరాజు తెలియజేశారు. ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి మాట్లాడుతూ ప్రతిరోజు దినపత్రికతో పాటు కథల పుస్తకాలు తప్పక చదవాలని విద్యార్థులకు సూచించారు. గ్రంథాలయ అధికారిణి కడియాల సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీవీఎన్ మల్లేశ్వరరావు, సిహెచ్ శ్రీదేవి, వి నాగేంద్ర, హరి కిషన్ ఉపాధ్యాయులు పుల్లారావు బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీ కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట కు సత్కారం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** నగరంలోని 28వ వార్డు బాపనయ్య నగర్ టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఇటీవల కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన విన్నకోట శ్రీనివాసరావును నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విన్నకోట కు నాయకులు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గంతో పాటు, ఇతర వర్గాల ప్రజల్లోకి పార్టీ విధివిధానాలను తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి, మంత్రి లోకేష్ విజయానికి కృషి చేసిన విన్నకోట సేవలను పార్టీ గుర్తించి డైరెక్టర్ పదవి ఇవ్వటం సంతోషకరమన్నారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహించి మంచి పేరు తెచ్చుకొని, ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తురక వీర శేఖరు, తోట కరుణ కుమార్, కార్యనిర్వహణ కార్యదర్శి కోలా శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు దొడ్డాకుల శ్రీనివాసరావు, గాజుల క్రాంతి కుమార్, పసుపులేటి సదాశివరావు, సుంకర ప్రసాద్, షేక్ రజియా, కోలా వెంకటనారాయణ, తోట శరత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసం పురస్కరించుకుని అన్నదానం



**తెనాలి మేజర్ న్యూస్ :** పట్టణంలోని బాలాజీ రావు పేట ఆర్టీసీ బస్టాండ్ సమీపానగల శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని చెరుకూరి రమేష్ బాబు మిత్ర బృందం అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ త్రీ టౌన్ సీఐ సాంబశివరావు, తెదేపా నేత రావి కృష్ణమోహన్ హాజరై అన్నదాన సేవలను ప్రారంభించారు. తొలుత చెరుకూరి రమేష్ బాబు మిత్రబృందం ఆధ్వర్యంలో సిద్ధి విఘ్నేశ్వరునికి ముఖ్య అతిథులు ప్రత్యేక పూజలు చేశారు. ఆ సందర్భంగా చెరుకూరి రమేష్ బాబు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి సిద్ధి విగ్నేశ్వర స్వామి ఆలయం వద్ద కార్తీక మాసంలో అన్నదాన సేవలను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. అన్నదాన సేవలకు సహకరిస్తున్న మిత్రులు, దాతలకు ధన్యవాదాలు తెలిపారు. సుమారు 4000 మంది వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహింస్తున్నట్లు చెప్పారు. సీఐ సాంబశివరావు మాట్లాడుతూ 12 సంవత్సరాల నుండి పరమ పవిత్ర కార్తీక మాసంలో కుల మతాలకతీతంగా వేల మందికి అన్నదానం చేయడం హర్షనీయమన్నారు. ఆ స్వామివారి దివ్య ఆశీస్సులు రమేష్ బాబు కుటుంబం మిత్రబృందానికి ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. రావి కృష్ణమోహన్ మాట్లాడుతూ చెరుకూరి రమేష్ బాబు సేవలు కొనియాడ తగినవన్నారు. మిత్ర బృందంతో కలిసి కార్తీకమాసంలో విఘ్నేశ్వరుని ఆలయం వద్ద అన్న సంతర్పణ నిర్వహించటం స్వామికి ప్రీతికరమైన కార్యక్రమం అని తెలిపారు. మాల ధారకులైన స్వాములు సైతం ఈ అన్నదాన సేవలో పాల్గొనడం సంతోషించే విషయమన్నారు. రమేష్ బాబు కుటుంబ సభ్యులు మిత్రబృందానికి భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఆలయ అర్చకులు సమాధి మల్లికార్జునరావు తీర్థప్రసాదములు అందించారు. ఆ కార్యక్రమంలో మొవ్వ పున్నయ్య, లక్ష్మీనారాయణ గురుస్వామి, చిలక మేస్త్రి, దొండపాటి కోటేశ్వరరావు స్వామి తదితరులు ఉన్నారు.

## పినపాడులో అన్నదాన కార్యక్రమం



**తెనాలి, మేజర్ న్యూస్ :** పినంపాడు లో వేంచేసి వున్న అంకమ్మ తల్లి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా వనభోజనం మహెూత్సవం ఆదివారం నిర్వహించారు. గత 27 సంవత్సరాలు నుండి నిర్వహిస్తున్నట్టు కొల్లిమర్ల పోతురాజు తెలిపారు. ప్రతి సంవత్సరం అంకమ్మ తల్లి దయవల్ల ఈ ప్రాంతంలో ఇలా వన సమారాధన మహెూత్సవం కుల మతాలకు అతీతంగా అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుందని అంకమ్మ తల్లి భక్తులు దాతలు సహకరించటంతో అమ్మవారి కొలుపులు కూడా చాలా వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం నాయకులు మైలా కోటేశ్వరరావు, వైసిపి నాయకులు పెసర్లంక రమణ, కొల్లిమర్ల తిరుపతిరావు, మంగళగిరి బీసీ నాయకులు దావులూరి శ్రీనివాసరావు, పినపాడు లోని పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## 17 నుండి 30 వరకు కుష్టి వ్యాధి గుర్తింపు సర్వే



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలో ఈనెల 17 నుండి 30వ తేదీ వరకు కుష్టు వ్యాధిని గుర్తించే కార్యక్రమం ఎల్ సి డి సి లేబర్ సి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ను ప్రతిష్టంగా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ ప్రసాద్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కుష్టి వ్యాధి లక్షణాలు అపోహల గురించి మారుమూల గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈనెల 14 రోజులు పాటు వైద్యానికి సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పరీక్షించి సర్వేలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి తక్షణమే సత్వర శిక్ష అందిస్తారని తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు వ్యక్తికి ప్రాథమిక దశలో గుర్తించి శిక్ష ఇవ్వటం ద్వారా వ్యాధిని అరికట్టి అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని ఆయన అన్నారు.

## కార్తీక వన సమారాధన కార్యక్రమాలలో

### – శాసనసభ్యులు యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** కార్తీక మాసం సందర్భంగా దేవరంపాడు కొండ శ్రీ నేతి వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద "కాకతీయ (కమ్మ) సేవా సమితి పిడుగురాళ్ల" వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీకమాస వన సమారాధన, శ్రీ ముచికుంద మహర్షి ఆశ్రమం నందు ఆర్యవైశ్యుల కార్తీక వన సమారాధన (వన భోజనాలు) మహోత్సవ, కొండమోడు, సీతారాంపురంలోని సీతారామస్వామి వారి దేవాలయం నందు పట్టణ శ్రీకృష్ణదేవరాయ కాపు సేవా సమితి" ఆధ్వర్యంలో నిర్వహించిన కాపు కార్తీక వన సమారాధన,దేవరంపాడు కొండ శ్రీ నేతి వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద యాదవ సంఘం" ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన, జానపాడు గ్రామంలోని గాజులవారి గుట్ట అమ్మవార్ల దేవస్థానం (పెద్ద హైస్కూల్) వద్ద **"శ్రీకృష్ణదేవరాయ కాపు సేవా సమితి – కాపుల"** ఆధ్వర్యంలో నిర్వహించిన కాపు కార్తీక వన సమారాధన, పెద్ద అమ్మవారు గుడి వద్ద జానపాడు కాకతీయ (కమ్మ) సంఘం ఆధ్వర్యంలో కాకతీయ (కమ్మ) వన సమారాధన (వన భోజనాలు) కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, పలుకుల సంఘాల నాయకులు, కూటమి నేతలు, మహిళలు పాల్గొన్నారు.



## నేడు మండలంలో ఎమ్మెల్యే యరపతినేని పర్యటన

**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలో గురజాల నియోజకవర్గం శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు సోమవారం పలు ప్రారంభోత్సవాలకు రానున్నట్లు టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, జిల్లా సమైక్య అధ్యక్షురాలు కోయ రజిని తెలిపారు. మండలంలోని కొత్తపాలెం గ్రామంలో సుమ రూ 8 లక్షల గ్రాండ్ తో ఏర్పాటుచేసిన కమ్యూనిటీ హాలు ప్రారంభోత్సవం, మండల కేంద్రమైన మాచవరంలో వెలుగు కార్యాలయం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రానున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, కూటమి నాయకులు, టిడిపి హోదాలో వున్న రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ ,మండల నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు తెలిపారు.

## వైకుంఠపురంలో సామూహిక వ్రత మహోత్సవాలు



**తెనాలి మేజర్ న్యూస్ :** కార్తీక మాసాన్ని పురస్కరించుకొని స్థానిక వైకుంఠపురం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం సామూహిక శ్రీ రమా సహిత శ్రీ సత్యదేవ వ్రత మహోత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ కార్య నిర్వహణ అధికారి వి అనుపమ తెలిపారు. అందులో భాగంగా 235 మంది దంపతులచే వ్రత మహోత్సవం నిర్వహించినట్లు చెప్పారు. ఏడాది కార్తీక మాసం నాలుగు ఆదివారాలలో సుమారు మొత్తం 650 మంది దంపతులు ఈ వ్రత మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. వ్రత మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, ఆఫీసు సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సీనియర్ ఛాంపియన్ షిప్ కీ పల్నాడు జిల్లా జూడో టీమ్

**దాచేపల్లి మేజర్ న్యూస్ :** ఈ నెల 22, 23 తేదీ ల్లో కాకినాడ లో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ జూడో ఛాంపియన్ షిప్ పోటీలకు పల్నాడు జిల్లా జూడో ఎంపికైనట్లు పల్నాడు జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షులు పసుపులేటి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొప్పుల నరసింహా రావు లు తెలిపారు. ఆదివారం నరసరావుపేట లోని డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు స్టేడియం లో పల్నాడు జిల్లా స్థాయి సీనియర్ జూడో ఎంపికలు నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుంచి యువతీ, యువకులు చాలా ఆసక్తి గా పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలలో 60కేజీల విభాగంలో సిహెచ్ కోర్నేలు బాబు, 66కేజీల విభాగం లో కె.డివైన్స్, 73కేజీల విభాగంలో పి.మల్లికార్జునరావు, 81కేజీల విభాగంలో షేక్.మహబూబ్, మస్తాన్ వలి, 90కేజీలు పి. శ్రావణకుమార్, 100కేజీలు ఎ.ఆనంద్ సృజన్ కేరీ, 100కేజీలు ఎం.శంతన్ లు. ఉమెన్స్ విభాగంలో 48కేజీ విభాగం లో మన్నవ.అక్షర, 57కేజీలు కొప్పుల.నవ్యశ్రీ, 63కేజీలు పసుపులేటి.లహరి లు వరుసగా ప్రథమ స్థానాలు సాధించినట్లు వారు తెలిపారు. ఈనెల 22, 23వ తేదీలలో కాకినాడ లో జరుగబోయే రాష్ట్రస్థాయి సీనియర్ జూడో ఛాంపియన్ షిప్ లో పాల్గొం టారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కొప్పుల.పార్వతి, జాయిం ట్ సెక్రటరీ బి.బాలు, సీనియర్ జూడో కోచ్ ఎ.శివకృష్ణ లు పాల్గొన్నారు.




రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన జూడో టీం

## మూడవరోజు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**క్రోసూరు మేజర్ న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా క్రోసూరు శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిని వై వీరాంజమ్మ ఆధ్వర్యంలో మూడవరోజు ఆదివారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ఐఐఎంకి వెంకట రమణయ్య, ఎస్ఆర్ రంగనాథ న్, గాడి చర్ల హరి సర్వోత్తమ రావు, కొత్తూరు నాగభూషణం మొదలుగు వారిని స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బందారు మైసూర్ బాబు, కొంకాయల రాజగోపాల్ రెడ్డి, కెవి రమణ పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం ఆటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రంథాలయ అధికారి వీరాంజమ్మ మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్లలో తో కాలం గడపకుండా మహనీయుల జీవిత చరిత్రలను ప్రతి ఒక్కరూ చదవాలని కోరారు. 1968వ సంవత్సరం నుండి ఈ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జరుపుకుంటు న్నట్లు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాటకులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను వినియోగించుకోవాలి



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల శాఖ గ్రంథాలయంలో ప్రారంభమైన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఆదివారం ఆరో తరగతి ఏడవ తరగతి విద్యార్థు నులు పాల్గొన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పలువురు వక్తలు పాల్గొని గ్రంథాలయాలను వినియోగించుకోవాలని విద్యార్థ నులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికోనత పాఠశాల విద్యార్థునులు తో పాటు బి.లలితానంద ప్రసాద్, జంపాల మురళీకృష్ణ, గ్రంథాల య శాఖ ఇన్చార్జి బి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## హరే కృష్ణ గోకుల క్షేత్రంలో లక్ష దీపోత్సవం ప్రారంభం



**మంగళగిరి మేజర్ న్యూస్ :** కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి కొలనుకొండలోని హరేకృష్ణ గోకులం క్షేత్రం ఆవరణలో హరేకృష్ణ మూవ్మెంట్ ఆధ్వర్యంలో చేపట్టిన లక్ష దీపోత్సవం కార్యక్రమం ప్రారంభమైంది. లక్ష దీపోత్సవాన్ని హరేకృష్ణ మూవ్మెంట్ ప్రెసిడెంట్ వంశీధర దాస ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. తొలుత ఈ కార్యక్రమం తులసి పూజతో ప్రారంభం కాగా అనంతరం సంధ్యా హారతి, సంకీర్తన, ప్రవచనం కార్తీకమాసం దీపోత్సవ ప్రాముఖ్యతను వివరించి తొలిదీపం వెలిగించారు. లోక కల్యాణం కోసం ఏకాదశి సందర్భంగా హరినామ జప యజ్ఞం నిర్వహించారు. 30 లక్షల హరి నామాలను జపించారు. అనంతరం నృత్య రూపంలో కృష్ణ లీలలను ప్రదర్శించారు. అనంతరం భక్తులు లక్ష దీపాలు వెలిగించారు. జరిగింది. ఈ లక్ష దీపోత్సవ కార్యక్రమం ఈనెల 20వ తేదీవరకు నిర్వహించడం జరుగుతుందని, కావున భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విలాస దాస తెలిపారు. ఈ కార్యక్రమంలో హరేకృష్ణ గోకుల క్షేత్రం ప్రతినిధి రఘు నందన దాస తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో జరిగే పడిపూజ మహోత్సవం ను జయప్రదం చేయాలి

**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో నే డే జరుగు పడిపూజ మహోత్సవం, అభిషేకములు, భజ న కార్యక్రమం ను జయప్రదం చేయాలని అయ్యప్ప స్వామి ఆలయం కమిటీ తెలిపారు. సోమవారం జరిగే పడిపూజ మహోత్సవమునకు అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవానీలు, భక్తులు విచ్చేసి ఈ పడిపూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు. స్వీకరించి. స్వామివారి కృపకు పాత్రులు కావలసింది గా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



## ఘనంగా కొండవీటి సేవాసమితి కార్తీక వనసమారాధన



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక వైకుంఠపురం లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థాన ప్రాంగణంలో కొండవీటి సేవా సమితి కార్తీక వనసమారాధన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సమితి అధ్యక్షులు, కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 19 వ వనసమారాధన కార్యక్రమంలో క్విజ్ పోటీలు, డాన్స్ లు నిర్వహించారు. లక్కీ డిప్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. నిర్మలా రామన్ శిష్య బృందంచే భరతనాట్యం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సెక్రటరీ కామిరెడ్డి చెన్నారెడ్డి, కోశాధికారి ఉడుముల చిన్నబాలకోటి రెడ్డి, మెట్టు శ్రీనివాసరెడ్డి, కిక్కుర్తి శ్రీనివాసరెడ్డి, ఉయ్యూరు సంజీవరెడ్డి, దుండి శ్రీమన్నారాయణరెడ్డి, ముద్దికుప్పం శ్రీనివాసరెడ్డి, సానికొమ్ము ప్రసాదరెడ్డి, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కళ్యాణ మండపం

## ఆధునీకరణకు రూ.2,11,116/- విరాళం



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం గ్రామంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఆధునికరణ నిమిత్తం. కమిటీ, లఘ వరపు రామనాథం ని ఆహ్వానించడం జరిగింది కార్యక్రమంలో లఘ వరపు రామనాథం మాచవరం వాస్తవ్యులు అయినందుకు, ఆయన సంతృప్తిగా కమిటీ వారికి 2,11,116 విరాళంగా ప్రకటించారు. కమిటీ వారు లఘవరపు రామనాథం కి ధన్యవాదాలు తెలుపుతూ, చిరు సత్కారం చేయటం జరిగిందని కళ్యాణ మండపం అధ్యక్షుడు చిట్టిప్రోలు నరసింహా రావు తెలిపారు.

# 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సదస్సు

**– సదస్సుకు హాజరైన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్, ఏపీ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ముఖ్యమంత్రి చంద్రబాబు**

**– సీజేఐ బీఆర్ గవాయ్ కు స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు**
**– జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించిన సీజేఐ గవాయ్, ఏపీ సీజే ధీరజ్ సింగ్ ఠాకూర్, సీఎం చంద్రబాబు**

**మంగళగిరి మేజర్ న్యూస్ :** 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై మంగళగిరిలోని సికె కన్వెన్షన్ హాలులో ఆదివారం సదస్సు నిర్వహించారు. సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ అమరావతిలో ఈ సదస్సు జరుగుతోందని, సీజేఐ బీఆర్ గవాయ్ కూడా మహారాష్ట్రలోని అమరావతి నుంచే వచ్చారని తెలిపారు. జస్టిస్ బీఆర్ గవాయ్ సీజేఐ స్థాయిలో ఉన్నా చాలా సింపుల్ గా ఉంటారని అన్నారు. జస్టిస్ గవాయ్ సమానత్వానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని, మంచి మనసున్న వ్యక్తి అన్నారు.జస్టిస్ గవాయ్ తన విధి నిర్వహణలో భాగంగా మంచి తీర్పులు ఇచ్చారని, ప్రజలంతా ఆ తీర్పులు గుర్తు పెట్టుకునేలా ఉంటాయన్నారు. ఇలాంటి సందర్భంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తాను సీఎంగా, సీజేఐగా గవాయ్, ఏపీ సీజేగా ధీరజ్ సింగ్ ఠాకూర్ విధులను రాజ్యాంగబద్ధంగా నిర్వహిస్తున్నామన్నారు. ఛాయ్ వాలాగా జీవితాన్ని ప్రారంభించిన నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్నారంటే దానికి కూడా భారత రాజ్యాంగమే కారణమన్నారు. ప్రధానిగా నరేంద్ర మోదీ అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నారని కొనియాడారు. సంస్కరణల తర్వాత ప్రజల ఆలోచనా విధానం మారిందని, పరిస్థితులు మారుతున్నాయని తెలిపారు. చాలా దేశాలు యువత లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. కానీ భారత దేశానికి అలాంటి సమస్య లేదన్నారు. మన దేశంలో పెద్ద ఎత్తున మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలో నెంబర్–1 స్థానంలో నిలిపేలా ప్రధాని పని చేస్తున్నారని, 2047 నాటికి ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు ప్రభావం చూపే స్థాయికి చేరుకుంటారన్నారు.సమాజంలో ఏమైనా తప్పిదాలు జరిగితే వాటిని సరిదిద్ది ప్రజాస్వామ్యాన్ని రక్షించేది న్యాయ వ్యవస్థదే అని పేర్కొన్నారు. సోషల్ మీడియా వచ్చాక ప్రతి ఒక్కరూ ఎడిటర్ అయిపోతున్నారని, వ్యక్తిత్వ హననాలకు పాల్పడుతున్నారన్నారు. నేషన్ ఫస్ట్ అనే విధంగా అందరూ ఆలోచన




చేయాలన్నారు. వన్ పర్సన్ – వన్ ఓట్.. అనేది అంబేద్కర్ ఇచ్చిన వరమన్నారు. కొన్ని దేశాల్లోని ఓటర్లకు సమాన హక్కులు ఉండవని గుర్తు చేశారు. ఓటు హక్కు విషయంలో పేద–ధనిక, లింగ బేధాలు లేని దేశంగా భారతదేశం ఉందన్నారు. సోషల్ ఈక్వాలిటీ, ఎకనామిక్ ఈక్వాలిటీ ఉండే సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం కన్పిస్తోందని, ఈ రకమైన సమానత్వాన్ని సాధించడానికి పబ్లిక్ పాలసీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐటీని ప్రమోట్ చేయాలని విధాన నిర్ణయం తీసుకున్నామని, హైదరాబాద్ అభివృద్ధే దానికి నిదర్శనమన్నారు. నేడు ఇంకా పేద – ధనిక తారతమ్యాలు ఉన్నాయని, ఈ అంతరాలను తగ్గించేలా అందరూ ఆలోచన చేయాలన్నారు. అందరికీ సమాన అవకాశాలు కలిగేలా చేయగలిగితే ఈ తారతమ్యాలు మాయం అవుతాయన్నారు. అందుకే హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ రూపకల్పనకు ప్రణాళికలు రచిస్తున్నామని దీనికి అందరి నుంచి సహకారాన్ని కోరుతున్నామన్నారు. ప్రధాని మోదీ కూడా వసుధైక కుటుంబం గురించే మాట్లాడతారని, ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కర్నీ మన కుటుంబ సభ్యులుగానే భావించాలన్నారు. అలాగే ఒకరి సార్వభౌమికారంలో వేరే వారు జోక్యం చేసుకోకుండా పరిధులు దాటకుండా ఉండాలన్నారు. ఈ విధానాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చూస్తూ ఊరుకోవాల్సిన అవసరం కూడా లేదని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పిందన్నారు. జస్టిస్ గవాయ్ లాంటి వారు దేశాభివృద్ధి కోసం నిరంతరం గైడ్ చేస్తూనే ఉండాలని స్పష్టం చేశారు.

# అడ్వకేట్స్ కార్తీక మాస వన సమారాధన



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** కార్తీకమాసం సందర్భంగా పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అడ్వకేట్స్ కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం ఈరోజు శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం నరసింగపాడు నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్. కమదన కుమారస్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కె వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు రెడ్డి సాంబశివరావు, ఏ రూత్ బనియన్, న్యాయవాదులు పి చంద్రకళ,పి నవ్య, ఎం పద్మావతి, ఎస్ కె మౌలాలి, రమేష్ నాయక్, ఎం శ్రీనివాసరావు, ఎం పల్లవి, అయాజ్ అహమ్మద్,ఎస్ వి ఎస్ కోటేశ్వరరావు, మందా జాకబ్, రామయ్య, బండి,చంద్ర మౌళి, పిడుగురాళ్ల కోర్ట్ సూపరింటెండెంట్ ప్రభాకరరెడ్డి, కోర్ట్ సిబ్బంది,అదాలత్ సిబ్బంది, అడ్వకేట్స్ క్లర్క్స్, గురజాల కోర్ట్ న్యాయవాదులు కత్తి చలమరాజు, చల్లా తిరుమలేశ్వరరావు, తదితరులు పాల్గొని దేవుని దర్శించు కొని ప్రసాదం, భోజనాలు చేసి ఈ యొక్క కార్యక్రమంను జయప్రదం చేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పిడుగురాళ్ల బార్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేసినారు.

# అతివేగ ప్రయాణం ప్రమాదకరం నకరికల్లు ఎస్సై సతీష్



**నకరికల్లు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన నకరికల్లులో ఆదివారం నకరికల్లు ఎస్సై సతీష్ నకరికల్లు లో ఇరువైపులా అతివే గంగా వెళ్తున్న వాహన దారులకు కౌన్సిలింగ్ నిర్వహించి రోడ్డు కు అడ్డంగా ఉంటున్న వాహన దారులకు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది అదేవిధంగా కొంత మంది వాహందారు లు పత్రం లేకుండా తిరుగుతున్నారని అలాంటి వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండటం వలన రోడ్డు రోడ్డుమీద వాహనాలు పెట్టి ప్రజలకు ఇబ్బందులు గురి చేయకూడదని ఆయన అన్నారు పత్రాలు లేని వాహనాలు సీల్ చేయటం జరుగుతుంది ఆయన అన్నారు.

# పెట్టుబడులకు స్వర్గధామం ఏపీ..!

## ప్రపంచ విపణిలో చరిత్ర సృష్టించిన సీఐఐ సమ్మిట్ ..!!

**– మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**మాచర్ల మేజర్ న్యూస్ :** పెట్టుబడులకు స్వర్గధామంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. విశాఖ వేదికగా జరిగిన సీఐఐ సమ్మిట్ –2025 విజయవంతంపై ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.., ఒక్క సదస్సుతో లక్షల కోట్ల పెట్టుబడుల ప్రవాహం ఏపీకి వరదలా ప్రవహించిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ పెద్దఎత్తున శ్రమించారని వివరించారు. అంతేకాక మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా కంపెనీలను ఒప్పించడం ప్రశంసనీయమన్నారు. ఈ భాగస్వామ్య సదస్సులో రాష్ట్రంలో దాదాపు 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షల ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడం ఒక చరిత్ర అని కొనియాడారు. మిగతా రాష్ట్రలతో పొల్చుకుంటే.., ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ అనే నినాదంతో బిజినెస్ విధి, విధానాలను అనుసరించడంతో పరిశ్రమలు రాష్ట్రానికి క్యూ కట్టాయన్నారు. అన్ని కీలక శాఖలతో ఒప్పందాలు ఒకేసారి కుదరడమే పెట్టుబడిదారుల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం గెలుచుకుందని ఆయన పేర్కొన్నారు. పెట్టుబడులు మూడు ప్రాంతాలలోని ప్రతి జిల్లాకు ప్రాధాన్యత కల్పించడం గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధికి, ఉద్యోగ – ఉపాధి అవకాశాలు ఊపందుకోవడానికి అహర్నిశలు పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీశాఖ మంత్రి లోకేష్ లకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# తల్లి మందలించిందని విద్యార్థి ఆత్మహత్య

**తెనాలి, మేజర్ న్యూస్ :** తల్లి మందలించిందని ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణ నాజరుపేటకు చెందిన పవన్‌తేజ(24) ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. స్నేహితులతో కలసి శనివారం పార్టీకి వెళ్లి రాత్రికి రావడంతో తల్లి మందలించింది. మనస్తాపానికి గురై అర్ధరాత్రి ఇంట్లో ఉరి వేసుకున్నాడు. కొద్దిసేపటికి చెల్లి గమనించి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పవన్‌తేజను వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. వన్‌టౌన్ పోలీసులు ఆదివారం ఉదయం సమాచారం అందుకుని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

# నిరుపేద విద్యార్థులకు చదువును ఆస్తిగా ఇవ్వడమే లక్ష్యం



**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** నిరుపేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ విద్యను ఆస్తిగా ఇవ్వడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలో వ్యూహాత్మక ప్రణాళికలు చేస్తున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ గారు తెలియజేశారు. నెల్లూరు మూలాపేట బాలికోన్నత పాఠశాల ఆధునీకరణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. అయితే గత ప్రభుత్వం వీఆర్ హై స్కూల్ ని మూసేసిందని, ఆ ప్రభుత్వానికి మూసేయటం తప్ప ఇంకేమీ తెలియదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కానీ తాను ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎన్ సీసీతో పాటు, తన పిల్లల సహకారంతో వీఆర్సీ స్కూల్ ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్ది ప్రారంభించామని తెలియజేశారు. వి ఆర్ ఎం సి హై స్కూల్ కు సీఎస్ఆర్ ఫండ్స్ కింద కోటి ఇరవై లక్షల విలువ చేసే 4 బస్సులను యూనియన్ బ్యాంకు అందచేసిందన్నారు. వి ఆర్ ఎం సి స్కూల్ స్ఫూర్తితో మూలాపేట స్కూల్ ని డీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత సుధాకర్ రెడ్డి దత్తత తీసుకొన్నారని తెలిపారు. రెండు ఫ్లోర్ ల నిర్మాణం పూర్తయిందని, నర్సరీ నుంచి పదో తరగతి వరకు పేద పిల్లలకు కార్పొరేట్ విద్య అందిస్తామని స్పష్టం చేశారు. అత్యాధునిక పరికరాలతో ప్లే గ్రౌండ్ సిద్ధం చేస్తున్నారని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరానికి వీఆర్సీ ని మించిన వసతులతో ప్రారంభిస్తామన్నారు. సిటీలోని 15 హైస్కూల్స్ ని దాతల సహకారంతో వీఆర్సీ తరహాలో సిద్ధం చేస్తామని తెలియజేశారు. సిటీలోని 15 వేల మంది పేద పిల్లలకి ఉచితంగా కార్పొరేట్ విద్య అందించాలన్నదే లక్ష్యం అని స్పష్టం చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, జిగ్మా కంపెనీ, టీవీఎస్ కంపెనీ, రెడ్డి ల్యాబ్స్ , ఏ ఎం ఆర్ కంపెనీ లు స్కూల్స్ దత్తతకు ముందుకొచ్చారన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముందుకొస్తున్న దాతలకు మంత్రి అభినందనలు తెలిపారు. పేద కుటుంబం నుంచి వచ్చిన తనకు కష్టాలు తెలుసు కాబట్టే పేద పిల్లలకు ఉచితంగా మెరుగైన విద్యను ఆస్తిగా ఇవ్వాలని సంకల్పించామన్నారు. ఒక్క స్కూల్ కి హామీ ఇచ్చి 15 స్కూల్స్ ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నారాయణ స్కూల్స్ కంటే మెరుగ్గా 15 హైస్కూల్స్ ని తీర్చి దిద్దుతామన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందతోపాటు 39, 40 డివిజన్ క్లస్టర్ ఇంచార్జి అన్నంగి ప్రసాద్,డివిజన్ అధ్యక్షుడు మనోహర్, జనరల్ సెక్రటరీ గౌతమ్ మధు సూదన్ రెడ్డి, 40 డివిజన్ అధ్యక్షుడు గండవరం నాని, యూనిట్ ఇంచార్జి అమ్మని .. టిడిపి ముఖ్య నేతలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాచర్లలో సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం



**మాచర్ల మేజర్ న్యూస్ :** కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకుని మాచర్ల పట్టణంలోని పాతూరు, సోమిరెడ్డి బజారులో ఉన్న శ్రీ కటారుమిట్ట గణపతి దేవాలయం, శ్రీ పార్వతి సమేత భస్మేశ్వరస్వామి దేవాలయాల ఆధ్వర్యంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 3వ వార్షిక కార్తీకమాస అన్నసంతర్పణ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కిక్కిరిసింది. శివనామస్మరణలు, మంత్రోచ్చారణలతో పరిసరం భక్తిమయంగా మారింది. వేదపండితుల పర్యవేక్షణలో దంపతులు పీటలపై కూర్చొని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్నారు. కుటుంబ శ్రేయస్సు, ఆధ్యాత్మిక శాంతి కోసం భక్తులు భక్తి శ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించారు. వ్రతం అనంతరం నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో వేలాది మంది భక్తులకు మహా ప్రసాదం పంపిణీ చేశారు. కార్తీకమాసంలో శివకేశవ అనుగ్రహం కోసం ఈ సేవ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇటువంటి సామూహిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తి భావన, సేవా స్ఫూర్తి పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, పట్టణంలోని పలువురు ప్రముఖులు పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116